క్లుప్తంగా

సచివాలయ ఉద్యోగుల సాయం



మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపీడీఓ మధుసూదనరావు

తెర్లాం: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సుందరాడ గ్రామ సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ ఉప్పాడ శ్రీకాంత్ కుటుంబానికి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు అండగా నిలిచారు. పంచాయతీ కార్యదర్శులు, మండలంలోని అన్ని సచివాలయాల ఉద్యోగులు కలిసి రూ.లక్షా 15వేలు సేకరించి ఆ మొత్తాన్ని ఎంపీడీఓ బి.మధుసూదనరావు చేతులమీదుగా శనివారం ఉద్దవోలులోని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి సూర్యచంద్రరావు

బాడంగి: వేసవిలో గ్రామీణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి సూర్యచంద్రరావు అధికారులకు సూచించారు. మండల పరిషత్ కార్యాయంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. పాడైన తాగునీటి బోర్లు, రక్షిత నీటి పథకాలు, మోటార్లను గుర్తించి వెంటనే బాగుచేయించాలన్నారు. వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎండ తీవ్రత పెరగకముందే రైతులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి వేతనదారులు ఇళ్లకు చేరుకునేలా చూడాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పనుల వద్ద టెంట్లు, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీడీఓ ఆంజనేయులు, ఈఓపీఆర్డీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

వడదెబ్బపై అప్రమత్తం



వడదెబ్బపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కల్పన

మెంటాడ: ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నందున వడదెబ్బకు గురికాకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ కల్పన సూచించారు. గుర్లతమ్మిరాజుపేటలో శనివారం నిర్వహించిన శిబిరంలో వేసవిలో వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు బయటకు వెళ్లొద్దని సూచించారు. అత్యవసర సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే టోపీ లేదా రుమాలు ధరించి వెళ్లాలన్నారు. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా నీటిని అధికంగా తీసుకోవాలని, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు తాగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ఉష, ఏఎన్‌ఎం పార్వతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



మారెడుబాకలో అవగాహన కల్పిస్తున్న సీఐ మోహనరావు

రాజాం సిటీ: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేలా గ్రామస్తులు సహకరించాలని రాజాం టౌన్ సీఐ డి.మోహనరావు కోరారు. మండలంలోని మారెడుబాక, కొత్తవలస, పెనుబాక గ్రామాల్లో శనివారం పర్యటించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ ప్రక్రియ, ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పార్టీల పేరుతో కవ్వింపు చర్యలకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామస్తులంతా స్నేహపూర్వక వాతావరణంలో మెలగాలని అన్నారు. పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురుకులంలో 35 సీట్లు భర్తీ

బాడంగి: స్థానిక డాక్టర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశాలు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ టి.రామదాసు తెలిపారు. పాఠశాలలో మొత్తం 80 సీట్లు అందుబాటులో ఉండగా.. శనివారం నాటికి 35 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందినట్లు చెప్పారు. 151 మందితో మెరిట్‌జాబితా జిల్లా కేంద్రం నుంచి వచ్చిందని, వారిలో 35మంది మాత్రమే చేరారన్నారు. మిగిలిన 45 సీట్లుకు మరో మెరిట్ జాబితా వస్తుందన్నారు. అదే విధంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు కూడా ఉన్నతాధికారులు మెరిట్‌జాబితా పంపిస్తారన్నారు.

పల్లెల్లో ప్రగతి బాటలు

పల్లె ప్రగతికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బాటలు వేసింది. ఎన్నో ఏళ్లుగా సరైన రహదారికి నోచుకోని గ్రామాలకు రోడ్లు నిర్మించడంతో ఆయా గ్రామస్తుల దశాబ్దాల కల నెరవేరింది. మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలతో కనెక్టివిటీ పెరగడంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మాణంతో పాటు ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ప్రాధాన్యత క్రమంలో కల్పించింది.



తెర్లాం: మెరకముడిదాం మండలం రాచగుమడాం నుంచి తెర్లాం మండలం డి.గదబవలస జంక్షన్ వరకు నిర్మించిన బీటీరోడ్డు



తెర్లాం: ఎం.గదబవలస నుంచి తెర్లాం జంక్షన్ వరకు నిర్మించిన తారురోడ్డు



తెర్లాం: సాతాంవలస నుంచి పెరుమాళి వరకు నిర్మించిన బీటీ రోడ్డు



రాజాం: అంతకాపల్లి-సారథి గ్రామాల మధ్య నిర్మించిన బీటీరోడ్డు



రేగిడి: పాలకొండ-రాజాం ప్రధాన రహదారిలో చిన్నలింగాలవలస నుంచి సంతకవిటి మండలం గుళ్లసీతారాంపురం మధ్య నిర్మించిన తారురోడ్డు

తెర్లాం: తెర్లాం-మెరకముడిదాం మండలాలను కలుపుతూ సుమారు రూ.3 కోట్లతో మూడు బీటీ రోడ్లు నిర్మించారు. మెరకముడిదాం మండలం సాతాంవలస నుంచి తెర్లాం మండలం పెరుమాళి వరకు, రాచగుమడాం నుంచి డి.గదబవలస జంక్షన్ వరకు, ఎం.గదబవలస నుంచి తెర్లాం జంక్షన్ వరకు ఉన్న లింక్ రోడ్లు ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోలేదు. రాళ్లు తేలి, గోతులతో నిండి ఉన్న ఈ రోడ్లపై ప్రయాణం వాహనచోదకులకు ప్రాణసంకటంగా మారింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారు రూ.3 కోట్లతో ఈ మూడు రోడ్లను బీటీరోడ్లుగా మార్చారు.

– రాజాం: మండలంలో అంతకాపల్లి, రాజాం పట్టణం సారధి గ్రామాల మధ్య రహదారి కష్టాలు ఉండేవి. గత టీడీపీ ప్రభుత్వ హయంలో ఎన్ని వినతులు ఇచ్చినా టీడీపీ నేతలు పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రహదారి నిర్మాణానికి రూ.80 లక్షలు మంజూరు చేయడంతో సుమారు 3 కిలోమీటర్ల మేర బీటీరోడ్డు నిర్మించారు. అంతకాపల్లి, పొగిరి, వీఆర్ అగ్రహారం, వీవీఆర్‌పేట తదితర గ్రామాల ప్రజలు రాజాం వెళ్లేందుకు ఈ రోడ్డు ఎంతో అనువుగా ఉంటుంది.

• రేగిడి: మండలంలోని పాలకొండ-రాజాం ప్రధాన రహదారికి ఆనుకొని చిన్నలింగాలవలస జంక్షన్ నుంచి లింగాలవలస, వావిలవలస, తోకలవలస, సంతకవిటి మండలం గుళ్లసీతారాంపురం గ్రామాలకు వెళ్లే రహదారి పూర్తిగా గోతుల మయంగా ఉండేది. ఈ రోడ్డుపై ప్రయాణానికి ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఇటీవల ఈ మార్గంలో బీటీ రోడ్డు నిర్మించడంతో ప్రయాణికులకు కష్టాలు తీరాయి.

అభివృద్ధికే మళ్లీ పట్టం కట్టండి



రాజాం: కంచరాంలో చేనేత కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విక్రాంత్, ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్, తదితరులు

• ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ విక్రాంత్, తలే రాజేష్



రాజాం: ఒమ్మిలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న తలే రాజేష్, కేవీ సూర్యనారాయణరాజు, తదితరులు

రాజాం: రాష్ట్రంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించిన వైఎస్సార్‌సీపీకి మళ్లీ పట్టం కట్టాలని పార్టీ రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, పార్టీ పరిశీలకులు కేవీ సూర్యనారాయణరాజు కోరారు. మండలంలోని ఒమ్మి, ఏగిరెడ్డిపేట, కొత్తపేట, కంచరాం, కొత్తకంచరాం, రాజీపేట తదితర గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ప్రతీ ఇంట్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు ఉన్నాయన్నారు. ప్రతీ సచివాలయ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. ఇదే సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించాలని కోరారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా డాక్టర్ రాజేష్‌కి, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌కి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాజాం రూరల్ అధ్యక్షుడు లావేటి రాజగోపాలనాయుడు, యూత్ అధ్యక్షుడు గెడ్డాపు అప్పలనాయుడు, జెడ్పీటీసీ బండి నర్సింహులు, కంచరాం సర్పంచ్ గెడ్డాపు సుబ్బమ్మ, ఎంపీటీసీ రాంబాబు, మాజీ ఎంపీటీసీ సామంతుల వెంకటప్పలనాయుడు, వైస్ ఎంపీపీ యాలాల వెంకటేష్, జేసీఎస్ కన్వీనర్ కామోదుల శ్రీనివాసరావు, టౌన్ యూత్ అధ్యక్షుడు వంజరాపు విజయ్‌కుమార్, వంగా శ్రీనివాసరావు, రామలక్ష్మణ, ఎం.శ్రీను, పైల వాసు, సామంతుల తవిటినాయుడు, రౌతు రామచంద్రినాయుడు ఆయా గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

• ఎంపీపీ శంబంగి లక్ష్మీ వేణుగోపాలనాయుడు



మాట్లాడుతున్న ఎంపీపీ శంబంగి లక్ష్మీవేణుగోపాలనాయుడు

బొబ్బిలి: సర్వసభ్య సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వాలని ఎంపీపీ శంబంగి లక్ష్మీవేణుగోపాలనాయుడు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రతీ గ్రామంలోని సమస్యలపై సభ్యులకు అవగాహన ఉంటుందని, అధికారులు వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో గుర్తించిన పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై చర్చించారు. ఎంపీడీఓ పోతుల రవికుమార్, వైస్ ఎంపీపీ అరసాడ శంకరరావు, పలువురు మండల అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వాటర్‌బెల్ అమలు చేయాలి

వంగర: పాఠశాలల్లో వాటర్‌బెల్ విధిగా నిర్వహించాలని ఎంఈఓ-2 వై.దుర్గారావు సూచించారు. మండలంలోని అరసాడ-1 ప్రాథమిక పాఠశాలను శనివారం సందర్శించారు. వేసవి దృష్ట్యా విద్యార్థులు డీహైడ్రేషన్‌కు గురికాకుండా వాటర్‌బెల్‌ను అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే ఎస్‌ఏ-2 పరీక్షకు ఓఎంఆర్ షీట్స్ ఉపయోగించే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.

వేతనం గిట్టుబాటయ్యేలా పనులు చేపట్టాలి

రాజాం సిటీ: ఉపాధిహామీ వేతనదారులు గిట్టుబాటు వేతనం లభించేలా పనులు చేయాలని ఏపీఓ సాయిరాం సూచించారు. మండలంలోని శ్యాంపురం, మారేడుబాక గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి పనులను శనివారం ఆయన పరిశీలించారు. వేతనదారుల మస్తర్లు తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. ఇచ్చిన కొలతలు ప్రకారం పనులు చేస్తే రోజుకు రూ.300 వేతనం వస్తుందని తెలిపారు. ఆయన వెంట టీఏ సాయిరాం, మేట్లు ఉన్నారు.

• రేగిడి: ఉపాధి పనులు నిర్వహించే చోట ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు తప్పనిసరిగా ఉండాలని ఏపీఓ ఎస్.హరనాథ్ సూచించారు. మండలంలోని అంబఖండి, సోమరాజుపేట, లింగాలవలస, తాటిపాడు తదితర గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిపనులను శనివారం పరిశీలించారు. వేసవి ఎండలు కారణంగా ఉదయం, సాయంత్రం వేళలో పనులు చేయించాలని, పని ప్రదేశంలో తాగునీరు, నీడ సౌకర్యం కల్పించాలని ఎఫ్‌ఏకు సూచించారు.

మందుల కిట్లు పంపిణీ

బొబ్బిలి: ఉపాధిహామీ పనుల వద్ద ప్రథమ చికిత్సకు అవసరమైన మందులను సిద్ధంగా ఉంచుకోవాలని ఎన్ఆర్ఈజీఎస్ అంబుడ్స్‌మన్ శనపతి అన్నపూర్ణ అన్నారు. మండలంలోని కోమటిపల్లిలో జరుగుతున్న ఉపాధి పనులను శనివారం ఆమె పరిశీలించారు. పనులకు హాజరైన వారికి మాత్రమే మస్తర్లు వేయాలన్నారు. అనంతరం వారికి మందుల కిట్లు పంపిణీ చేశారు. ఏపీఓ రాజు, టీఏ శంకరరావు తదితరులున్నారు.

శాంతిభద్రతల పర్యవేక్షణకు ఫ్లాగ్‌మార్చ్

వంగర: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలని ట్రైనీ డీఎస్పీ మహేంద్ర అన్నారు. మండలంలోని వంగర, లక్ష్మీపేట, కొట్టిశ గ్రామాల్లో శనివారం పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. గ్రామాల్లో అసాంఘిక శక్తులు అల్లర్లకు పాల్పడకుండా నిరోధించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మద్యం, నగదు తరలింపుపై నిఘా పెట్టినట్లు చెప్పారు. ప్రజలు శాంతిభద్రతకు విఘాతం కలిగించకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రాజాం రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై వై.వి.జనార్దన్ ఉన్నారు.

• రేగిడి: మండలంలో బూరాడ, లక్ష్మణవలస, సోమరాజుపేట, అంబఖండి గ్రామాల్లో రాజాం రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కేంద్ర బలగాలతో కలిసి గ్రామంలోని అన్నివీధుల్లో కవాతు నిర్వహించారు. మండలంలో సమస్యాత్మక గ్రామాల్లో ప్రజలు ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకునేలా ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులోకి ఆయుర్వేద వైద్యశాల

రేగిడి: మండలంలో సంకిలి గ్రామంలో ఆయుర్వేద వైద్యసేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయుర్వేద వైద్యుడు కిరణ్ తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రభుత్వం రూ.20 లక్షలతో వైద్యశాల నిర్మించిందన్నారు. ఈ భవనంలో ఆయుర్వేద వైద్య సేవలు ప్రారంభిస్తున్నామని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

• పింఛన్ల పంపిణీ



రామభద్రపురం: మండల కేంద్రంలో మంచం పట్టిన వృద్ధుడికి పింఛను అందజేస్తున్న సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్

బొబ్బిలి, రాజాం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సామాజిక పింఛన్ల పంపిణీ దాదాపు పూర్తయింది. సచివాలయాలకు వెళ్లలేని వృద్ధులు, బెడ్‌రెస్ట్ పేషంట్లకు సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందజేశారు. రామభద్రపురం మండంలో 99 శాతం, బాడంగి మండలంలో 98.70శాతం, వంగరలో 98 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్



బాడంగి: చినభీమవరంలో బెడ్‌రెస్ట్ పేషెంట్ సుభద్రమ్మకు పింఛన్ బట్వాడా చేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ దేవరాజు



సంతకవిటి: పింఛన్ల పంపిణీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ పైడితల్లి

సీఎం జగన్‌తోనే భావితరాల భవిష్యత్

• ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

రామభద్రపురం: రాష్ట్రంలో సంక్షేమ పాలనతో పాటు భావితరాల భవిష్యత్ కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఆయన ఆరికతోట, రామభద్రపురం గ్రామాల నాయుకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయంపై దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శుక్రవారం నరసాపురం, పాలకొల్లు ప్రజాగళం సభలలో సీఎం వైఎస్ జగన్‌పై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తన 15 ఏళ్ల పాలనలో రైతులకు, ప్రజలకు ఏమి చేశారో చెప్పుకోలేని చంద్రబాబు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలు ఆయన్ను ఇంటికి పంపించినా ఇంకా బుద్ధి రాలేదని, ఈ ఎన్నికల్లో కూడా టీడీపీ కూటమి ఘోరంగా ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. చంద్రబాబుకు అవకాశమిస్తే రాష్ట్రం అధోగతిపాలవుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వం పట్ల అన్ని వర్గాల ప్రజల్లో మరింత విశ్వసనీయత పెరిగిందన్నారు. గత ఎన్నికల్లో అఖండ విజయం సాధించి అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ఈ ఎన్నికల్లో కూడా మరోసారి ప్రభంజనం సృష్టించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మునాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయులు, మండల ఉపాధ్యక్షుడు డర్రు పైడిరాజు, కటికి చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే శంబంగి ఎన్నికల ప్రచారం

తెర్లాం: మండలంలోని లోచర్ల, తెర్లాం గ్రామాల్లో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తెంటు సత్యంనాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి లోచర్లలో, సాయంత్రం 3.30 గంటల నుంచి తెర్లాం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపడతారని చెప్పారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

భారీగా బెల్లం ఊట ధ్వంసం



వంగర: బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న ఎస్‌ఈబీ సిబ్బంది

వంగర: మండలంలోని జేకేగుమ్మడ సమీపంలో సారా తయారీకి సిద్ధం చేసిన 1400 లీటర్ల పులిసిన బెల్లం ఊటను రాజాం ఎస్‌ఈబీ సిబ్బంది ధ్వంసం చేశారు. ఎస్‌ఈబీ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం సారా స్థావరాలపై దాడులు చేశారు. బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. సారా తయారీ, తరలింపుపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఎస్‌ఈబీ ఎస్సైలు ఎస్.చంద్రశేఖర్, ఎం.శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

• రామభద్రపురం: మండలంలోని చందాపురం శివారులో సారా బట్టీలపై ఎస్సై జ్ఞానప్రసాద్ సిబ్బందితో కలిసి శనివారం దాడి చేశారు. సారా తయారీకి సిద్ధం చేసిన 1000 లీటర్ల బెల్లం ఊట గుర్తించి ధ్వంసం చేశారు. సారా తయారీదారులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వలంటీర్ల రాజీనామా



లోతుగెడ్డలో సచివాలయ కార్యదర్శికి రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

మెంటాడ: మండలంలోని పలు సచివాలయాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న వలంటీర్లు శనివారం రాజీనామాలు చేశారు. లోతుగెడ్డ సచివాలయం పరిధిలో ఆరుగురు, ఆంద్ర సచివాలయం పరిధిలో ముగ్గురు వలంటీర్లు తమ రాజీనామ పత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిశ్వార్థంగా సేవలందిస్తున్న తమను చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాన్ సంఘ విద్రోహులుగా, అవినీతిపరులుగా చిత్రీకరించడాన్ని నిరసిస్తూ రాజీనామాలు చేసినట్లు చెప్పారు. మిగిలిన వారు కూడా రాజీనామాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్, కేవీ సూర్యనారాయణరాజు

రాజాం: మండలంలోని ఒమ్మి పంచాయతీలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు జరిగాయి. పార్టీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్, పార్టీ పరిశీలకులు కేవీ సూర్యనారాయణరాజు సమక్షంలో వారంతా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో టీడీపీకి చెందిన చౌడివాడ వెంకటరమణ, పల్లా తిరుపతిరావు, కోట అప్పలస్వామి, లోచర్ల భాగిరతి, చోడవరపు చంటితో పాటు మరో 20 కుటుంబాలు చెందిన వారు ఉన్నారు. వారందరికీ తలె రాజేష్, సూర్యనారాయణరాజు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషిచేయాలని సూచించారు. అనంతరం ఏగిరెడ్డిపేటలో టీడీపీ నుంచి మూడడ్ల అప్పలపస్వామి, బోను అప్పలనాయుడు తదితరులతో పాటు మరో 8 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. కొత్తపేట గ్రామం నుంచి టీడీపీకి చెందిన దత్తి ఆదినారాయణ, గుల్లిపల్లి తిరుపతిలతో పాటు మరో 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి వచ్చాయి. వీరంతా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వెల్లడించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమ సత్తాచాటుతామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాజాం రూరల్ అధ్యక్షుడు లావేటి రాజగోపాలనాయుడు, యూత్ అధ్యక్షుడు గెడ్డాపు అప్పలనాయుడు, జెడ్పీటీసీ బండి నర్సింహులు, కంచరాం సర్పంచ్ గెడ్డాపు సుబ్బమ్మ, ఎంపీటీసీ రాంబాబు, మాజీ ఎంపీటీసీ సామంతుల వెంకటప్పలనాయుడు, నాయకులు వంగా శ్రీనివాసరావు, రామలక్ష్మణ, ఎం.శ్రీను, పైల వాసు, సామంతుల తవిటినాయుడు, రౌతు రామచంద్రినాయుడు, ఆయా గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల విస్తృత ప్రచారం



రాజాం: డోలపేటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



రాజాం సిటీ: బుచ్చెంపేటలో ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు

రాజాం: పట్టణంలో వైఎస్సార్‌సీపీ నేతలు శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. డోలపేట, మారుతీనగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న డాక్టర్ తలే రాజేష్, ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు పాలవలస శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, జేసీఎస్ కన్వీనర్ పాలవలస గోపి, పార్టీ నాయకులు దూబ గోపాలం, గోకవలస బాబూరావు, తోట తిరుమలరావు, కొండవేటి వివేకానంద, కొల్లా రమ్య, యందవ సుశీల తదితరులు పాల్గొన్నారు.

• రాజాం సిటీ: పట్టణ పరిధి బుచ్చెంపేట గ్రామంలో గ్రామానికి చెందిన నాయకులు పిట్టా జగదీష్, కోరాడ రామినాయుడు ఆధ్వర్యంలో శనివారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. భావితరాల భవిష్యత్ బాగుండాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి డాక్టర్ తలే రాజేష్‌ను ఎమ్మెల్యేగా, బెల్లాన చంద్రశేఖర్‌ను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.